జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 25,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

# ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి : ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అభినందనలు తెలియజేశారు. హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డేపల్లి లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ధర్మసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించగా జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రానున్న.. - 2లో..

# మాది ఉద్యమ పార్టీ..




- తెలంగాణ ప్రజల సేవే మా లక్ష్యం
- బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హనుమకొండ జిల్లా ప్రతినిది, ఏప్రిల్ 24 , ప్రజా జ్యోతి

హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్రావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్, గురుకులాల సంస్థ మాజీ కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన పార్టీ మా బిఆర్ఎస్ పార్టీ 2001లో పుట్టినప్పటినుండి ప్రతి సంవత్సరం ఈ పండుగను జరుపుకుంటాం 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద రజతోత్సవ సభను జరుపుతున్నామని అన్నారు.. - 2లో..



# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

- భూ భారతి.దేశానికే దిక్సూచి
- డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్..
-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

డోర్నకల్,ఏప్రిల్ 24( ప్రజాజ్యోతి) :

డోర్నకల్ మండల కేంద్రంలోని విజయ గార్డెన్ లో. భూ భారతి చట్టం మీద ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం శాసనసభ్యులు రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. పేదరైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల... - వివరాలు 2లో..




# భూ సమస్యల పరిష్కారమే "భూ భారతి చట్టం"

- కమలాపూర్ లో పర్యటించిన కలెక్టర్ పి. ప్రావిణ్య
- భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుంది: కలెక్టర్
- 42 వేల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరిస్తాం

కమలాపూర్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :
ఇన్ని రోజులు ఎదురు చూస్తున్న రైతుల భూ సమస్యల పరిష్కార సాధనమే భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సు ఆర్ఓఆర్ నూతన చట్టం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. 12 సెక్షన్లతో రైతుల సమస్యలకు చెక్ పెట్టి రైతులను రాజులుగా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. విరాసత్,ధరణి తప్పులు, డిజిటల్ సైన్ పెండింగ్, అసైన్డ్ భూములు, సీలింగ్ ల్యాండ్, ఇనాం భూముల గురించి ప్రత్యేకమైన అధికారంలో కలిగి ఉన్న చట్టమే భూభారతి అన్నారు. భూ భారతి ద్వారా ఎవరు తప్పులు చేసిన, తప్పుడు రికార్డులు నమోదు చేసిన పాస్బుక్కులు మంజూరు చేసిన చర్యలు తప్పవని అన్నారు. ఆధార్ లాగానే ప్రతి భూమికి నక్షతోపాటు భూదార్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. - వివరాలు 2లో..

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం



సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు, రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు,రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమపిల్లలు చేర్చాలని సూచించారు,భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేయనున్నట్లు చెప్పారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూముల విషయంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పడవద్దనేది ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందన్నారు క్షేత్ర స్థాయిలో నెలకొన్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ధీర్ఘకాలికి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి దోహద పడుతుందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో అభద్రతా భావానికి తావులేకుండా మున్ముందు. ప్రతీ గ్రామం లోని భూముల వివరాలన్నీ ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కుడా భద్రపరచడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏ డి ఏ. నరసింహమూర్తి, డోర్నకల్ తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ , రైతులు పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కార లక్ష్యమే "భూ భారతి చట్టం"

మండలంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామన్నారు. జిల్లాలో 42 వేల సాదా బహినామ ఆర్వోఆర్ దరఖాస్తులు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం మండలంలోని పలువురు రైతులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి ఇంకేమైనా సూచనలు సలహాలు ఉంటే చెప్పాల్సిందిగా కలెక్టర్ కోరగా పలువురు మండలంలోని పలు సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు అధికారులకు సమస్యలను వివరించిన అనంతరం సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు.

**ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేస్తాం: కలెక్టర్**

కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. రైతులకు సౌకర్యాలు కల్పిస్తూ వేడి నుండి వడదెబ్బ తగలకుండా మంచినీరు రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు. గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

**గిడ్డంగులను తనిఖీ చేసిన కలెక్టర్**

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ గిడ్డంగులను కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు. తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గిడ్డంగులలో నిలువ ఉంచిన బియ్యాన్ని పరిశీలించారు. సన్నబియ్యాన్ని క్రమం తప్పకుండా పాఠశాలలకు, హాస్టళ్లకు, డీలర్లకు పంపించాలని అవకతవకలు జరగకుండా చూసుకోవాలన్నారు. స్టాక్ పట్టికను పరిశీలించారు. బస్తాలు ఉన్న బరువులు తేడా ఉండకూడదని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ళులను పరిశీలించిన కలెక్టర్**

కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. కలెక్టర్ ప్రావీణ్యకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి 100 శాతం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రమేష్ రాథోడ్, ఎమ్మార్వో మారుపాక సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఏఎంసి చైర్మన్ ఝాన్సీ రవీందర్, పాక్స్ చైర్మన్ పేరాల సంపత్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, ఏవో రాజ్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

రోజుల్లోనూ ఇదేవిధంగా రాష్ట్రస్థాయి ఫలితాల్లో జిల్లా పేరును ముందు నిలపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాది ఉద్యమ పార్టీ...



2001 లో కేసీఆర్ పిడికిలి బిగించి పార్టీని స్థాపించారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేశారు. ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ తెలంగాణ కోసం ఎన్నోసార్లు రాజీనామా చేశారని, ప్రజల సహకారంతో తెలంగాణ కోసం రెండుసార్లు గెలిచి ప్రజల మనసు గెలిచామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కోరిక దేశవ్యాప్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు 2500.లు స్కూటీలు ఇస్తామని మోసపూరిత వాగ్దానలతో గెలిచారని విమర్శించారు. రైతులకు కాళేశ్వరం నీటితో కేసీఆర్ పంటలు పచ్చగా పండేందుకు కృషి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సరైన ప్రణాళిక లేక పంటలు ఎండబెట్టారు. కేసీఆర్ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు అందించి ఆదుకున్నారు. 16 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేతగాని పార్టీ అని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది మీ 420 హామీలను చూసి ప్రజలు అధికారం ఇచ్చినందుకు ప్రజాసేవ చేయండి మీరిచ్చిన హామీలు నెరవేర్చండి కానీ మా రజతోత్సవ పండుగను విమర్శిస్తే చూస్తూ ఊరుకొం ఖబర్దార్ అనీ హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ గా మారిన తెలంగాణను రెండు పర్యాయాలు మా ప్రభుత్వంతో అభివృద్ధి చేశాం అన్నారు. అనంతరంఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని, ఎందరో అమరులయ్యారని గుర్తు చేశారు. 25 సంవత్సరాల సభ రజతోత్సవ సభను ఈనెల 27న జరుపుకుంటున్నాం కెసి ఆర్ రాష్ట్ర రాజకీయాలను కాదు, దేశ రాజకీయాలను ప్రభావితం చేయగలరు. సభ కోసం సిపి కి బందోబస్తు గురించి వివరించడం జరిగింది. పోలీస్ బందోబస్తు తో పాటు బిఆర్ఎస్ వాలంటీర్లు మహిళా వాలంటీర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని రకాల సదుపాయాలు పార్కింగ్ సమయం కార్యకర్తల కోసం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, యేల్తూరి స్వామి, తంగేడ నగేష్,తంగెడ శాలిని, శ్రీపతి రమాదేవి, మేకల స్వప్న,కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గోడిశాల వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి కంచ ప్రసాద్ కు డాక్టరేట్

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన కంచ ప్రసాద్ కు కాకతీయ యూనివర్సిటీ నుంచి గురువారం డాక్టరేట్ (పీహెచ్డీ) అవార్డును ప్రకటించారు. ప్రస్తుతం న్యాయమూర్తిగా పనిచేస్తున్న కంచ ప్రసాద్ న్యాయశాస్త్రంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్ బి, గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ ఎం విద్యను పూర్తి చేశారు. ఇటీవలే జగిత్యాల జిల్లా నుండి సికింద్రాబాద్ 10వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గా బదిలీపై వెళ్లి పదవి బాధ్యతలు స్వీకరించారు. కంచ ప్రసాద్ న్యాయ శాస్త్ర విభాగంలో "జువైనల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫంక్షనింగ్ ఆఫ్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసెస్ సమర్పించినందుకు గాను కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ కు డాక్టరేట్ (పి హెచ్ డి)ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ డాక్టర్ కంచ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ శాస్త్రంలో ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎం విద్యను పూర్తి చేసి ఒక జడ్జిగా ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తూనే న్యాయ శాస్త్రానికి సంబంధించిన అంశంపై రీసెర్చ్ చేసీ డాక్టరేట్ అందుకున్న ప్రసాద్ 42వ డివిజన్ రంగశాయిపేట వాస్తవ్యుడు కావడం మా అందరికీ గర్వకారణమని అన్నారు.




# మృతుల కుటుంబలను పరామర్శించిన కుసుమంజలి సూర్య

**కొత్తగూడ ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి :**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం దుర్గారాం గ్రామానికి చెందిన జంగా సంపత్ ఎల్లయ్య ఇద్దరు సోదరులు వారి కుమార్తెలైన జంగా మౌనిక జంగా నవ్యలత అను అక్కాచెల్లెలు. మరియు పొగుళ్లపల్లి గువ్వ ప్రేమేశ్వర్ బుధవారం రోజున రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిన సంగతి విధితమే.. బాధితుల బాధను కన్నీళ్లను చూసిన స్థానిక నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క గారికి విషయం చెప్పడం జరిగిందని మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు వారి కోడలు ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కుసుమాంజలి%ఃడ%సూర్య గురువారం రోజు దుర్గరాం %ఃడ% పోగుల్లపల్లి గ్రామాలకు విచ్చేసి బాధిత కుటుంబాలను ఓదార్చి కన్నింటి పర్యంతమయ్యారు. బోలెడు భవిష్యత్తు ఉన్నటువంటి అమ్మాయిలు రోడ్డు ప్రమాదాలు చనిపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి వారికీ ప్రగడ సానుభూతిని తెలియజేసి ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని కుంజ కుసుమాంజలిసూర్య, అన్నారు వారి వెంట మాజీ ఎంపీపీ బానోత్ విజయ, రూపు సింగ్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి,మాజీ జడ్పిటిసి పుల్సం పుష్పలత, టీపీసీసీ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి కారోజు రమేష్, డిసిసి సభ్యులు వీరనేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపాయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి,నోముల ప్రశాంత్ యాదవ్, ఉపేంద్ర చారి, ముస్కు వెంకన్న గొందిరాజు పల్లె రమేష్ గ్రామ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









## టీజీఆర్ఎస్ జేసీ కొడకండ్ల విద్యార్థినులను అభినందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :**
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన కొడకండ్ల టీజీఆర్ఎస్ జేసీ విద్యార్థినులను గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించారు. భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి విజయానికి తోడ్పాటునందించిన కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్, అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులను, కళాశాల ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ అభినందించి, ప్రవేశ పరీక్షల్లో విద్యార్థినులకు కావాల్సిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలి

**-గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):**
జమ్మూ కాశ్మీర్లోని పెహల్గంలో పర్యాటకులపై దాడి చేసిన పాకిస్థాన్ కు చెందిన ఉగ్రవాదులను మట్టుపెట్టి అందుకు పాకిస్థాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ పై ఇలాంటి దయ దక్షిణ లేకుండా భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టకుండా అవసరమైతే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఆ దేశానికి గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు. ఇకనుంచి ఏ ఉగ్రవాదైనా భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయం కలగాలని అన్నారు. అందుకోసం అందరూ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. తీవ్రవాదుల దాడిలో ప్రాణాలు పోగొట్టుకున్న 26 మంది పర్యాటకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు.

## నర్సంపేట వాకర్స్ అసోసోయేషన్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ




**నర్సంపేట, ప్రజాజ్యోతి**
పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులైన వారికి నర్సంపేట ఐ ఎం ఎ,జనవిజ్ఞాన వేదిక,సోషల్ థింకర్స్ ఫోరం, వరంగల్ రోడ్ వాకర్స్ అసోసోయేషన్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ నిర్వహించి మరణించిన వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నర్సంపేట అధ్యక్షులు వీఎం జేయుడు. నర్సంపేట మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వైద్యులు రవికృష్ణ, రాజేష్, మనోజ్ లాల్, మోహన్, రాంచందర్,జన విజ్ఞాన వేదిక సభ్యులు ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్ కూతురు వీరారెడ్డి పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్ , జగన్ వీరభద్రరావు, సుధాకర్, భాస్కర్, ఒలిగే నర్సింగరావు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్ లో వాటర్ ఫ్రిజ్ ఏర్పాటు



**మరిపెడఏప్రిల్ , 24 (ప్రజాజ్యోతి):**
మరిపెడ మున్సిపల్ కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదారుల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్లలో వాటర్ ఫ్రిజ్ ఏర్పాటు చేశారు. గురువారం తొర్రూర్ డిఎస్పి కృష్ణకిషోర్ వాటర్ ఫ్రిజ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తొర్రూర్ డిఎస్పి మాట్లాడుతూ స్టేషన్ కు వచ్చి వచ్చే ఫిర్యాదుదారులు,ప్రజలు పోలీస్ సిబ్బందికి ఎండాకాలంలో కూల్ వాటర్ సమస్య లేకుండా వాటర్ ఫ్రిజ్ నుఏర్పాటుచేయడంఅభినందనీయమని అన్నారు. వేసవిలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఇన్స్పెక్టర్ సతీష్, సెకండ్ ఇన్స్పెక్టర్ సంతోష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల వేగాన్నినియంత్రించాలి

**-రాత్రి పది తర్వాతే లారీలకు రోడ్డుపై అనుమతి ఇవ్వాలి**
**-జిల్లా కలెక్టర్ ను కోరిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**



**వెంకటాపురం,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇసుక లారీల అతి వేగం కారణంగా రహదారులపై రోజు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. బుధవారం రాత్రి ఏటూరునాగారం సమీపంలో రాంగ్ రూట్ లో వచ్చిన లారీ ద్విచక్ర వాహనం పై వస్తున్న కల్లూరి రవి కిరణ్,మట్టి రవి శంకర్ బైక్ ని ఎదురుగా వచ్చి బలంగా ఢీ కొట్టడంతో కల్లూరి రవి కిరణ్ అక్కడిక్కడే మరణించాడని,మరో వ్యక్తికి తీవ్రంగా దెబ్బలు తగిలి కోమాలోకి వెళ్ళిడని తెలిపారు. ఇసుక లారీల అతి వేగం,ఓవర్ టేకింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,చరవాణిలో మాట్లాడు తూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల పదుల సంఖ్యలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే వందల సంఖ్యలో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని అన్నారు. ప్రభుత్వం ఇసుకను తరలించడంలో ఉన్న శ్రద్ధ రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేయడంలో లేదన్నారు. వాజేడు,వెంకటాపురం మండలాల ప్రజలు రోడ్డుపై ప్రయాణం చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇసుక లారీలను రాత్రి పది గంటలు దాటిన తర్వాత రోడ్డుపై నడిపే విధంగా మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగితే లారీ డ్రైవర్ ప్రమాదానికి గురైన క్షత గాత్రుడిని వదిలేసి పారిపోతున్నారని దీనివల్ల మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టం కింద కేసు నమోదు చేసి పదిలక్షల రూపాయలు బాధిత కుటుంబాలకు చెల్లించే విధంగా చొరవ చూపాలని పోలీస్ అధికారులను కోరారు. ప్రమాదం జరిగితే లారికి అన్ని కాగితాలు ఉన్నాయి,కేసు పెట్టుకోండి ప్రమాద భీమా వస్తుందని లారీ ఓనర్లు అహంకారంగా,బాధ్యత రాహిత్యంగా మాట్లాడు తున్నారని మండిపడ్డారు. ప్రమాదానికి గురై డబ్బులు లేక,వైద్యం చేపించుకోలేక ఎంతోమంది చనిపోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని సంబంధిత లారీ ఓనర్ బాధ్యతగా తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన బాధితుడే లాయర్ ని పెట్టుకొని కోర్టుకు వెళ్లి ఇన్సూరెన్స్ డబ్బులు తెచ్చుకోవడం సాధ్యం కాదన్నారు. ఆలా చేస్తే వచ్చే ప్రమాద భీమాలో లాయరే సగం డబ్బులు తీసుకుంటాడని అన్నారు. ప్రమాదం జరిగిన రెండేళ్లకు మూడేళ్లకు ఆ భీమా వస్తుందని తెలియజేసారు. చాలా మంది ప్రజలకు తెలియక నష్టపోతున్నారని అన్నారు. యాక్సిడెంట్ చట్టాల్లో స్పష్టత లేదని పూర్తిగా లోప భూయిష్టంగా ఉందన్నారు. ప్రమాదానికి గురైన వారే కోర్టుల చుట్టూ తిరిగి నష్టపరిహారం తెచ్చుకోవడం ఏమిటన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాద భీమాకు సంబందించిన చట్టాలను మార్చాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుండీ మే నెల వరకు అత్యధికంగా ఈ ప్రాంతంలో ప్రమాదాలు సభవిస్తున్నాయని అన్నారు. వాజేడు, వెంకటాపురం,ఏటూరునాగారం,మంగాపేట మండలాల ప్రజలు,ధ్విచక్ర వాహనదారులు రోడ్డు పైకి రావడానికి భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటివరకు చనిపోయిన వారికీ ఎటువంటి ఆర్థిక సహాయం గాని ఇన్సూరెన్స్ గాని అందక బాధిత కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని ప్రభుత్వానికి తెలిపారు. రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులకు కనీస భద్రత కరువైందన్నారు. లారీల కింద పడి పశువుల కంటే హీనంగా గతిలేని చావులు చస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు లారీ ప్రమాదాలకు గురై చనిపోయిన వారి వివరాలు చెకరించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల రవాణా భద్రతా దృష్ట్యా లారీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కోటగుళ్ల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**- రాబోయే రోజుల్లో ఆలయం మరింత అభివృద్ధి**
**- దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత**
**- కోటగుళ్లలో ప్రత్యేక పూజలు**



**గణపురం ఏప్రిల్ , 24(ప్రజాజ్యోతి):**
కోటగుళ్ల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ నందనం కవిత అన్నారు. గురువారం ఆమె సిబ్బందితో కలిసి కోట గుళ్ళ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ విషయమై కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 43 సెక్షన్ కింద కోట గుళ్ళు దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ నిర్వహణ పూర్తిగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని ఇందులో తమకు ఎలాంటి ప్రమేయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ అర్చక సంఘం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, డిడిఎన్ అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్,జిల్లా కోశాధికారి సాంబశివుడు, అ-ర్చకులు గురు మూర్తి, చంద్రశేఖర్, రాజు, కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు, మామిండ్ల మల్లికార్జున గౌడ్, సభ్యులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, రౌతు కిషోర్, గొర్రె ఎల్లయ్య యాదవ్ చిలువేరు ఉదయాకర్, కొయ్యల గౌతమ్ గౌడ్, సామర్ల నాగరాజు, కొయ్యల రమేష్, , తోట నవీన్, బాలాజీ నవీన్, పెద్ది ప్రశాంత్,ఆరెల్లి ఓంకార్, శంకర్ అంజి, పుప్పాల దీపక్ పటేల్, ఆనంద వర్ధన్, నల్లగొండ రాజు , గణేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఐపి పెట్టాను అనడం వాస్తవం కాదు

**-కేవలం గడువుకోసం మాత్రమే నోటీసులు ఇచ్చాను**

**-సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావుకు ఈ నోటీసులకు ఎలాంటి సంబంధం లేదు: చిదురాల సతీష్**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** మంగపేట మండలం కమలాపురంలో గత కొన్ని సంవత్సరాల నుండి నేను కిరాణం షాపు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్న క్రమంలో వ్యాపారంలో నష్టం వచ్చి అప్పుల వాళ్లకు ఇచ్చే డబ్బులకు కొంత గడువు కోసం లాయర్ ద్వారా లీగల్ నోటీసులు మాత్రమే ఇచ్చానని చిదురాల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ..గత నాలుగు రోజుల క్రితం సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు పేరుతో గుర్తు తెలియనివ్యక్తులు కరపత్రాలు పంచారు. అందులో సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు వ్యాపారపరంగా, రాజకీయ పరంగా అతని ఎదుగుదల ఓర్వని కొందరు వ్యక్తులు అతని ద్వారా నేను ఐపి పెట్టానని కర పత్రంలో ముద్రించి ప్రచారం చేస్తున్నారు. నేను ఎలాంటి ఐపి(ఇన్సలవెన్స్ పర్సన్) పెట్టలేదు నాకు ఎవరు సహకరించలేదు. నాకు కమలాపురంలో 40



లక్షల బిల్డింగ్ ఉంది. దానిని అమ్మడంలో కొంత ఆలస్యం అవుతుంది. అందుకే గడువు కోసం కేవలం లీగల్ నోటీసులు మాత్రమే ఇచ్చాననడానికి కొంత మంది వ్యక్తులు తెరచాటుగా సిద్ధంశెట్టి శ్రీనివాసరావు పేరును సమాజంలో బదనాము చేయడానికి నన్ను శ్రీనివాసరావు ఐపి పెట్టడానికి ప్రోత్సహించాడని ప్రచారం చేయడం తప్పు. నేను ఐపి ఎందుకు పెడతాను నాకు లక్షల విలువచేసే ఇల్లు ఉంది. నేను సమాజంలో మళ్ళీ వ్యాపారం చేయాలని చూస్తున్నాను. ఇలా దొంగ చాటున పేర్లు పెట్టకుండా దొంగపనులు చేస్తున్నది కర పత్రం పంచిన దొంగలు కదా? కరపపత్రాలు వేస్తే పేరు పెట్టి వేస్తారు కాని మీ దొంగలవలే సిద్ధంశెట్టి శ్రీనివాసరావును ఎదుర్కొనలేక దొంగచాటు కుట్రలు పన్నుతున్నారు. దమ్ముంటే ప్రజల మద్యలో వచ్చి తేల్చుకోండి కాని ఇలా నన్ను శ్రీనివారావుని కించపరుచాలని చూడకండి మీరు చేసేది ప్రజలు చూస్తున్నారు. నేను అప్పు ఉన్న 18మందికి ఎనిమిది నెలల గడువు కోరుతూ నోటీసులు ఇచ్చిన లాయర్ సమక్షంలో వారికి ఒప్పంద పత్రం రాసి ఇచ్చాను. ప్రజలు గమనించగలరని సతీష్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి**

**-ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరిన నాయకులు**



**తొర్రూరు, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )**

పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్‌లో టిపీసీసీ అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా. పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లు నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహా నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు. ఈ చేరికలు ఇంకా కొనసాగుతాయని, ఇంకా చాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు.

**.........బిఆర్ఎస్ పనితీరు నచ్చకపోవడముతో కాంగ్రెస్ లో చేరాను......**

**.......డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు......**

పాలకుర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థ గత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్యకర్తలను నిరుత్సాహపరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందాను. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సమచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్న మొహమ్మద్ తాజొద్దీన్



**పరకాల, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

పహల్గామ్ లో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 26 మంది అమాయక పర్యాటకులపై దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు పర్యాటకుల మీద దాడిచేసి బెదిరించాలని అనుకోవడం వారి పిరికితనానికి నిదర్శనం. ఇటు వంటి దాడులకు భారత్ ఎప్పుడు భయపడదని, తప్పనిసరిగా ఉగ్రవాదులకు దీటైనా సమాధానం చెబుతమని హెచ్చరించారు. ఉగ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికి తన సంతాపాన్ని తెలియజేస్తు, దాడి లో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**గణపురంఏప్రిల్ , 24(ప్రజాజ్యోతి):**

పరకాల మండలం సీతారాంపురంలో జరిగిన వివాహ విందు కార్యక్రమంలో గణపురం మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య కుమార్తె అనూష, రాజు యాదవ్ లను ఆశీం-ర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే. కరుణాకర్ రెడ్డి గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి. పూర్ణచంద్ర రెడ్డి మాజీ ఎంపీటీసీలు మంద. అశోక్ రెడ్డి చెన్నూరి. రమాదేవి మధూకర్. గ్రామ కమిటీ అధ్యక్షులు పల్లెబోయిన. భద్రయ్య పిల్లి. రాజయ్య తదితరులు పాల్గొన్నారు,

# మాంటిసోరిలో ఘనంగా 10వ వార్షికోత్సవ వేడుకలు



**నర్సంపేట, ఏప్రిల్ , 24(ప్రజాజ్యోతి):**

నర్సంపేట పట్టణం యందు మాంటిసోరి పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంభం రజిని పాఠశాల 10వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి పాల్గొనరు. పిల్లల సాంస్కృతిక నుత్యాలు పలు రకాల సంప్రదాయ ఉత్తమ వేషధారణలో తల్లిదండ్రుల మెప్పు కోరుతూ వార్షికోత్సవ విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ నర్సంపేట యందు మాంటిసోరి విద్యా బోధన గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ పాఠశాల చైర్మన్ పది సంవత్సరాలుగా బాధ్యతలు స్వీకరించగా పదవ సంవత్సర వార్షికోత్సవం నిర్వహించడం నాకు చాలా ఆనందంగా వ్యక్తపరుస్తూ మా పాఠశాల యందు ఎన్నో ఉన్నత స్థాయిలకి ఎదిగిన ఆనాటి పిల్లలు ఇప్పటికీ మా పాఠశాలను సందర్శించడం మాకు చాలా గర్వకారణంగా భావిస్తూ గర్వకమైన భావిస్తూ వారి తల్లిదండ్రుల ఆశాభావాలు మా స్కూలు అభివృద్ధి గా భావిస్తూ ప్రతి పిల్లవాడిని చైతన్య పరచడంలో మా స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల విద్యా బోధనలకు గర్విస్తూ ఎన్నో ఉన్నత స్థాయికి మా పాఠశాల ఎదగాలని ఆశిస్తున్నామన్నారు ఇట్టి కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ గా ఎర్ర ఊర్మిళ, కుంభం రజిని పాపిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ లో ఉగ్రదాడి అమానుషం

**-పోలుసాని సుభాష్‌రావు**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):**



జమ్మూ కాశ్మీర్లోని పెహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకోవడం అమానుష చర్యని గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని నాయుడు పంప్ శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ అప్పటివరకు సంతోషంగా కాశ్మీర్ ప్రకృతి అందాల నడుమ తమ కుటుంబ సభ్యులతో గడిపిన అమాయక ప్రజలను ఉగ్రవాదులు కాల్చి చంపడం తనను కలచి వేసిందని అన్నారు. ఆర్టికల్ 370 ఎత్తివేత తర్వాత జమ్మూ కాశ్మీర్ అంతా ప్రశాంతంగా ఉందని అనుకున్న సమయంలో ఇలా జరగడం దారుణం అన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు శ్రీ వినాయక కాలనీ వెల్ఫేర్ సొసైటీ తరపున ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన తీవ్రవాదులను కనిపెట్టి వారికి మరణశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు, గౌరవ అధ్యక్షులు నరసయ్య , ప్రధాన కార్యదర్శి మడత భాస్కర్, కోశాధికారి సూరం బాలవెను, ఉపాధ్యక్షులు సోమేశ్వరరావు, ఆర్గనైజర్ కోడూరు కరుణాకర్, ముఖ్య సలహాదారు గాజుల కుమారస్వామి, సమ్మారెడ్డి, సోమరాజు కుమార్, దేవులపల్లి సంపత్, వల్లాల సుధాకర్, చక్రవర్తుల శ్రీనివాస్, బండారి చంద్రశేఖర్, కక్కెళ్ళ దయాకర్, మునుకుంట్ల మధు, మూలగుండ్ల శ్రీనివాస్ రెడ్డి, మెట్టపల్లి అశోక్, రవి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**



గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్దారం, న్యూ లంబాడి తండా, కమలాపూర్ గ్రామాలల్లో పర్యటించారు. ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గన్నీ సంచుల కొరత ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సాయంత్రం కల్లా సమస్యను పరిష్కరించాలని సివిల్ సప్లై డీఎం ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## జమ్మూకాశ్మీర్ లో ఉగ్రదాడి పిరికి పంథ చర్య..

**-ఖండించిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో నిరాయుధ యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని తెలంగాణ సామాజిక రచయితల సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఉందని సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ ప్రేమ్ లాల్ అన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఈ ఉగ్రదాడి కేవలం అఘాయిత్యమైన హత్య కాదు, ఇది మన దేశ ఆత్మపై జరిగిన దాడి అని మతాన్ని ఆధారంగా చేసుకొని అమాయకులపై ఉగ్రవాదులు చేసిన దాడి మానవ సమాజాన్ని తలదించేలా చేసిందని ఈ చర్యలు కాశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్రలో భాగం అని అన్నారు. తమ సంఘం ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్టికల్ 370 రద్దుతో పాటు కాశ్మీర్‌ను అభివృద్ధి మార్గంలోకి తీసుకువచ్చే యత్నాలు వేగంగా జరుగుతున్నాయని పాక్ శత్రువులు ఉగ్రదాడులకు పాల్పడుతున్నారని ఇలాంటి దాడులు దేశ ప్రజల మనోధైర్యాన్ని కుదింపజేయలేవు. అని భారతీయులు శాంతి, ఐక్యత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తారని భద్రతా దళాలు, సైనిక బలగాలు కాశ్మీర్‌లో గట్టి నిఘా పెట్టి, ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించేందుకు కృషి చేస్తున్నాయని దేశ ప్రజలు వీర సైనికులకు అండగా నిలుస్తున్నారు అని మరణించిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించి నట్లు వారు తెలిపారు.

## ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్న,బొచ్చు కోమల



**పరకాల, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

పహల్గంలో ఉగ్రవాదుల చేతిలో చంపబడిన 26 మంది అమాయక పర్యాటకులపై దాడిని వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల పిరికిపంద చర్యను ఆయన అనాగరిక చర్యగా అభివర్ణిస్తూ మృతి చెందిన వారికి తన సంతాపాన్ని తెలియజేస్తూ దాడిలో గాయపడిన 20 మంది త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్తిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను గుర్తించి, వారిని పెంచి ప్రోత్సహిస్తున్న ఉగ్ర వాద సంస్థలను సమూలంగా దేశంలో లేకుండా తుడిచివేయాలని, ఇలాంటి సంఘటనలు ఇకపై పునరావృతం కాకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని దేనని, ఉగ్రదాడుల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

**-ప్రతి ఒక్కరు గులాబీ జెండాతో కదలాలి.**

**- పరకాల మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి.**



**పరకాల, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తెలంగాణ ప్రజలు తరలిరావాలని పరకాల మాజీ ఎంపీటీసీ, మలిదశ ఉద్యమకారుడు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కష్ట నష్టాలకు ఓర్చి తెచ్చుకున్న తెలంగాణ, మోసపూరిత కాంగ్రెస్ చేతుల్లో పడి ఆగమైపోతున్నదని, వారి పాలనను ఎండగట్టి తెలంగాణను కాపాడుకునే దశలో ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీ ఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా జనాలు తరలివచ్చి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదువులను లెక్కచేయలేదని, చావుదాకా వెళ్లి తెలంగాణను సాధించినట్లు గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న ప్రతి ఒక్కరు గులాబీ జెండాతో సభకు కదలాలని కోరారు.

## భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు పటిష్ట రక్షణ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం, జిల్లాలోని బచ్చన్నపేట మండలం లోని రైతు వేదికలో భూ భారతి ఆర్ఓ ఆర్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. భూ భారతి ద్వారా రైతుల భూములను సర్వే చేయించి, హద్దులు నిర్ణయించి, మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమ యంలో ఇవ్వడం జరుగుతుందని, దీని ద్వారా భూము లు కబ్జా చేసేందుకు అవకాశం ఉండదన్నారు. భూముల వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని, గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే వాటి పరిష్కారం ఆర్డీఓ, తహసీల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని, సివిల్ కోర్టు కు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఈ భూ భారతి చట్టంతో దాదాపు 90 శాతం సమస్యలు తహసీల్దార్ వద్ద పరిష్కారమవుతా యని, లేదంటే ఆర్డీవోకు, కలెక్టర్ కు అప్పీలు చేసుక వచ్చని తెలిపారు. అంతకుముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజ నాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. అనంతరం స్థానిక మండల కేంద్ర పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్ర నిర్వాప ాకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని, ఆ వివరాలను వెంటనే ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరాం, డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ ప్రకాష్ రావు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, కేంద్ర నిర్వాహకులు, పాల్గొన్నారు.

## రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి న్యూస్**



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా,వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం టేకుమట్ల మండలంలోని అమ్మ గార్డెన్ లో తాసిల్దార్ విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు,రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా,అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ,ఆర్డిఓ నుండి కలెక్టర్,కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల సమికరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పహణి కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధరణి వచ్చిన తరువాత పహణిలో నమోదులు జరగలేదని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి,గత 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12-10-2020 నుండి 10-11-2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్న చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డిఓ విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ప్రకారం భూ హక్కులు జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ రవి,మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీవో అనిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, ఆర్ఐ సంతోష్ బాబు, కృష్ణారెడ్డి,కత్తి సంపత్, సదానందం,వీరేశం,రవీందర్,కంరోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం

**-ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్**



**మరిపెడ,ఏప్రిల్24(ప్రజాజ్యోతి)**

సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నితమైనదిఅబ్బాయిపాలెంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి కంటి సమస్యలు ఉన్నవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ,ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పాల్గొని కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా గద్దల జాన్ మాట్లాడుతు ఫిబ్రవరి మొదలుకొని ఇప్పటివరకు 12 ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహించి సుమారు 650 మందికి ఆపరేషన్ లు చేయించామని తెలిపారు. ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతోపాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని,వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 103 మందిని పరీక్షించగా 63 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,జిల్లా కో-ఆర్డినేటర్ఐనాలపరశురాములు,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త,శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్లు అమర్నాథ్ ,శివ రంగా,ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పెట్లసతీష్, అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సానాయక్, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ, ప్రభుత్వ పాఠశాల అటెండర్ అనంతగిరి అప్పయ్య,శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది,వివిధ గ్రామాల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించిన... పీఎసిఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి

**డోర్నకల్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**

డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ పిఎసిఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్ష రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బిక్షం రెడ్డి మాటాడుతూ. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని అక్కడున్న అధికారులకు తెలిపారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సీఈవో సతీష్,తిలక్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకటేశ్వరావు, మాజీ ఉపసర్పంచ్ జర్పుల వెంకన్న, నూకల ఉపేందర్, వంగాల వెంకయ్య, రాయల నరేష్, మాజీ వార్డ్ నెంబర్ మిట్టకొల సర్వేష్,రమనబోయిన రాజు దేశిని ఉపేందర్, గవిని సత్యనారాయణ,కాడెం ప్రశాంత్,



రమేష్, బాధర బోయిన నాగన్న,కైలా, బడితపురి నాగరాజు, పొన్నం సైదులు,కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 27న జరిగే రజతోత్సవ సభను పరిశీలించిన నాగుర్ల వెంకన్న..

**ఎల్కతుర్తి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి లో జరుగుతున్నటువంటి రజతోత్సవ సభకు విచ్చేసిన నాగూర్ల వెంకన్న సభా ప్రాంగణాన్ని పరిశీలించి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నాగూర్ల వెంకన్న సూచనలు అందించారు పార్కింగ్ ప్లేస్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్య కార్యకర్తలకు సూచనలు అందించారు ఈ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని ప్రజల యొక్క నమ్మకాన్ని అభియోగించి ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ పార్టీ చేసిన మంచి పనులను ప్రతి ఒక్కరూ గుర్తించేలా చూడాలని వచ్చిన కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన పార్టీ మా బి ఆర్ ఎస్ పార్టీ 2001 లో పుట్టినప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ పండుగను జరుపుకుంటాము 25వ సంవత్సరములో అడుగుపెడుతున్న సందర్భంగా చింతలపల్లి వద్ద రజతోత్సవ సభను జరుపుకోబోతున్నాము 2001 లో కెసిఆర్ పిరికిడి బిగించి పార్టీని స్థాపించారు 14 సంవత్సరాలు ఉద్యమం చేశారు ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ ను తెలంగాణ కోసం ఎన్నోసార్లు రాజీనామా చేశారు మళ్లీ ప్రజల సహకారంతో తెలంగాణ కోసం మళ్లీ గెలిచాము ప్రజల మనసు గెలిచాము తెలంగాణ ప్రజల కోరిక దేశవ్యాప్తం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జెండా రాజేష్, కె నరసింహారావు, చిరంజీవి, స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వాసం సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో వాసం సత్తమ్మ గురువారం అనారోగ్యం తో మరణించగా, వారి పార్థివ దేహానికి ఘనంగా నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు . మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

**నర్సంపేట, ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణం యందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీ కార్మికుల నర్సంపేట మండల అధ్యక్షులు ఓదెల కనుక మల్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ. మే 1 రోజున మే డే సందర్భంగా ప్రతి కార్మికుడు ఎర్ర చొక్కా ధరించి కార్మిక హక్కుల సాధనకై పోరాడుతూ పక్కకు ఆవిష్కరణ చేస్తూ ర్యాలీలో పాల్గొని మేడే ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు రవి, ముసుకు కుమార్, అనిల్ కుమార్, రమేష్, భోజలక్ష్మయ్యా,వెంకన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపు మనదే కావాలి

**- బి ఆర్ ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టండి..**

**- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఫలితం తప్పకుండా ఉంటుందన్నరాజేష్**



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):**

బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని రాజేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల ఆదేనుసారం గురువారం మండలంలోని లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, పాకాల,గ్రామ యువ కాంగ్రెస్ నాయకులతో రాజేష్ నాయక్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల సర్పంచుల గెలుపే లక్ష్యంగా పని చేస్తూ ఎంపిటిసి, జడ్పిటిసి సభ్యులను గెలిపించుకొని ప్రతి గ్రామంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురాలని యూత్ సభ్యులకు సూచించారు. మన ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టే విధంగా యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లవేళల సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, ఏఎంసీ నారెడ్డి వెంకట్ రెడ్డి ,లక్ష్మక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను, రామన్నగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సోమన్న, పాకాల గ్రామ పార్టీ అధ్యక్షులు తుడి యుగంధర్ రెడ్డి, లక్ష్మక్కపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురామ్,రామన్నగూడెం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్ ,పాకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏకంబరం, మరియు యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు ,పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 24**



గణపురం మండల కేంద్రంలో గంధం మల్లేష్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి గౌరవ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వారి వెంట గణపురం మండల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## కొత్తకొండలో అర్చక ఉద్యోగ డైరీ ఆవిష్కరణ



భీమదేవరపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి....కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డైరీ ఆవిష్కరణతెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో నూతన డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగుల సమస్యలపై రేపు జరగబోయే మీటింగ్లో చర్చిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందిదేవాలయ ఉప ప్రధాన అ-ర్చకులు కే రాజయ్య ముఖ్య అర్చకులు ఎం రాంబాబు ,జి శ్రీకాంత్ శర్మ ,అర్చకులు వినయ్ శర్మ ,శివకుమార్, శరత్చంద్ర ,సందీప్ ,శ్రవణ్, రవిశర్మ పాల్గొన్నారు.

## భూ భారతి - కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం -2025 పై అవగాహన సదస్సు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి..**

. భూభారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై అవగాహన సదస్సును ఈనెల 28న నిర్వహించనున్నట్లు తా హసిల్దార్ ప్రవీణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలుచేసిన కొత్త భూ భారతి-ఆర్. ఓ. ఆర్ చట్టం-2025 అవగాహన సదస్సు తేది. 28. 04. 2025 న (సోమవారం) ఉదయం 9:00 గంటలకు మండలంలోని ముల్కనూర్ గ్రామంలోనీ శ్రీ గార్డెన్లో నిర్వహించబడును. హుస్నాబాద్ శాసన సభ సభ్యులు, రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కుమారి ప్రావిణ్య, ఆదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి ,రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భీమదేవరపల్లి మండల రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని తహసిల్దార్ కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**భీమదేవరపల్లి: ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి...**

ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన ఏపిఎం దేవానంద్ . గురువారం మండలంలోని ముస్తాపూర్, ధర్మారం గ్రామాలలో వెన్నెల గ్రామక్య సంఘం, మహాలక్ష్మి గ్రామక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొలుగోలు కేంద్రాలను ఏపిఎం దేవానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని వారు సూచించారు.( గ్రేడ్ ఏ )క్వింటాకి 2320 సాధారణ రకం 2300 కనీసం మద్దతు ధరతో పాటు సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలో మన మండలంలో రెండు మాత్రమే ఐకెపి కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు అనీ ,కొత్తగా ఐదు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఐకెపి కేంద్రాల వద్ద రైతులకు టార్పల్లి ను కవర్లు, గన్ని బ్యాగ్స్ సంబంధించిన దారం, ఐకెపి సెంటర్ వారే అందిస్తారని , తేమ 17 శాతం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పద్మ, ఏ ఈ ఓ సాధన, సుమలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగమణి ,సదానందం, వెన్నెల గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు హైమావతి, అయ్యప్ప గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు శ్రీలత, సి ఏ లు వినోద, మంజుల కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మాడుగుల సంపత్ కుమార్, మాజీ ఎంపిటిసిలు, మహిళ కాంగ్రెస్ నాయకులు అన్నపూర్ణ ,మంజుల ధర్మారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దావీద్ , చందర్ రావు,సంపత్ ,రామ్ సృజన్ రావు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రాలు ఏర్పాటు

**-జిల్లా పంచాయతీ అధికారిని కటకం కల్పన**



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గ్రామప ంచా యతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారినీ కటకం కల్పన, తాసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బాట సారుల కోసం చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బయట తిరిగి వడదెబ్బకు గురికాకూడదు అన్నారు. ఎంపీడీవో జి కిషన్ ఎంపిఓ కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్ , మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఉస్మాన్, అయిత రాజు మరియు గ్రామస్తులు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకర్ గడల రాంచరణ్ కు ఘన సన్మానం



**తొర్రూరు, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్ కు చెందిన గడల రాంచరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రాంచరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు కైవసం చేసుకుని కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ లోని ప్రతిభ జూనియర్ కళాశాల క్యాంపస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేవిఎన్ ఆచార్య, కే సత్యనారాయణ రెడ్డి , శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన గడల రాంచరణ్ ను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థి గడల రాంచరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. రాంచరణ్ ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో రామ్ చరణ్ మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపక బృందం కృషి, అంకిత భావంతో చేసిన విద్యా బోధన , కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం వల్లనే తాను రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నాడు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 24** పరకాల మండలం సీతారాంపురంలో జరిగిన వివాహ విందు కార్యక్రమంలో గణపురం మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య కుమార్తె అనూష, రాజు యాదవ్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే. కరుణాకర్ రెడ్డి గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి. పూర్ణచంద్ర రెడ్డి మాజీ ఎంపీటీసీలు మంద. అశోక్ రెడ్డి చెన్నూరి. రమాదేవి మధూకర్. గ్రామ కమిటీ అధ్యక్షులు పల్లెబోయిన. భద్రయ్య పిల్లి. రాజయ్య తదితరులు పాల్గొన్నారు,33

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 24**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు పరశురాం పల్లి గ్రామానికి చెందిన ఉడుత లక్ష్మి, తిరుపతి దంపతులు లక్ష్మి తండ్రి నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య జ్ఞాపకార్థం ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన లక్ష్మి, తిరుపతి దంపతులకు కోటగుళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు

**ఆహ్వానపత్రికల ఆవిష్కరణ.**

**ఎమ్మెల్యే నాయినికి ఆహ్వాన పత్రిక అందజేసిన నిర్వాకులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**

హనుమకొండలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు 29-04-2025 మంగళవారం నుండి 10-05-2025 శనివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడును. ఈ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను నిర్వాపకులు ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవములు శ్రద్ధా భక్తులతో సంపూర్ణంగా జరగాలని, ప్రజలందరూ పాల్గొని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు. బ్రహ్మోత్సవాల తొలి రోజు 29-04-2025 మంగళవారం ఉదయం 9:00 గంటలకు, ఉభయ దాతలుగా మున్నూరు కాపు సంఘం, వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఉదయం అంకురార్పణ కార్యక్రమం, గణపతి సేవ,సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సేవ జరునని, ఈ మహోత్సవని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేయాలని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, గౌరవ సలహాదారు ఈ.వి. శ్రీనివాస్ రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కోశాధికారి కనుకుంట్ల రవికుమార్, గైనేని రాజన్, పూజారి సత్యనారాయణ, కార్యదర్శి మందాటి మనోజ్ కుమార్, కాకతీయ సంఘం అధ్యక్షులు తోట కనక రాములు, మున్నూరు కాపు పరపతి సంఘం అధ్యక్షులు పోలు లక్ష్మణ్, బండారి మహేందర్, కర్రూ దశరథ్ కుమార్, మందటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన విద్యార్థులు

**కొత్తగూడ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి**

ఈరోజు నర్సంపేట ఏరియా హాస్పిటల్ లో కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన జంగా ఎల్లయ్య- రజితల కుమార్తె జంగా నవ్య, జంగా సంపత్- ఎలంద్రల కుమార్తె జంగా మౌనిక, అదే విధంగా గువ్వ ప్రేమేష్, నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగ ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిరోడ్డు ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు, అధికార ప్రతినిధి బానోతు జవహర్ లాల్ నెహ్రూ, మాజీ సర్పంచ్ లు బీ వీరన్న అజ్మీరా రజిత రమేష్ నాయక్,కసార్ల సాంబయ్య, బోళ్ల రవి, బైరబోయిన బుచిరాములు, ఉల్లేంగుల బాలకొమురు బనోత్ పరమేష్ పతిపాక వెంకట చారి, జల్లి మురళి రామారావు లతో పాటు



పార్టీముఖ్య నాయకులు పెద్దలు,కార్యకర్తలు, పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు



**పాలకుర్తి ఎమ్మెల్యే : యశస్విని రెడ్డి**

జనగామ (కొడకండ్ల): ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి : అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్సి రెడ్డి అన్నారు. కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో గృహాలు మంజూరు సంఖ్య పైన గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, పట్టణ శాఖ అధ్యక్షుడు రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, గిరగాని క్రాంతి కుమార్ లు ఎమ్మెల్యే తో సమావేశం అయ్యారు. గృహాలను గ్రామాల వారిగా సంఖ్యను పరిశీలించి మొదటి విడతగా అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే విధంగా గృహాలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు అధ్యక్షులు అందరూ పేద ప్రజలకు సహకరించి ఇంటి నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇల్లు లేకుండా స్థలం ఉండి కట్టుకోవాలని ఆలోచన గలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు ఇస్తానని మ్మెల్యే తెలిపారు. అధికారులు నియమాల ప్రకారం లబ్ధిదారుల ను అనుసరించా లనిఆమె సూచించారు. ప్రతి గ్రామానికి సరిపడా ఇండ్లను మంజూరు చేయించి ప్రతి ఒక్కరికి ఐదేళ్లలో ఇల్లు మంజూరు చేయించి నిర్మాణం చేయించే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చగలిగే ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమేననిఎమ్మెల్యే అన్నారు. పలుగులగడ్డ తండా అధ్యక్షుడు నరసింహ పాల్గొన్నారు

## నూతన జిల్లా జడ్జిని కలిసిన తొర్రూర్ బార్ ప్రతినిధులు



**తొర్రూరు, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )**

నూతనంగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా భాద్యతలు స్వీకరించిన అబ్దుల్ రఫీ ని తొర్రూర్ న్యాయవాదులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తొర్రూర్ జూరీస్ డిక్షన్ లోని కేసులు, కోర్టు కు సంబంధిం చిన విషయాలను తెలియజే సారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిలినేని ముకుందారావు, జనరల్ సెక్రటరీ అశోక్ మైలపాక, ఉపాధ్యాక్షులు ఆర్కే ఘనపురం, ట్రెసరర్ నాగ రాజు మాదగాని, జాయింట్ సెక్రటరీ ఎల్లేష్, ఎక్సీక్యూటివ్ కమిటీ మెంబర్లు వెంకటేశ్వ ర్లు, సీనియర్ న్యాయవాదులు ప్రవీణ్ రాజు, యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## పాహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

**-టీకేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి.**



**ఆత్మకూరు, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):**

జమ్ము పాహల్గం లో తీవ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద దుశ్చర్య ను తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. మంగళవారం జమ్ము కాశ్మీర్ పాహల్గాం లో భారత పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన హత్యాకాండ అమానుషం, పిరికి పంద చర్య, క్షమించరాని క్రూరమైన చర్య అని తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారకీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతటి దాడికి ఒడిగట్టిన ఉగ్రమూఖలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# ఘనంగా జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఘనంగా జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం నిర్వహించారు. మండలం లోని కొండూరు గ్రామంలో నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయితీ అధికారిని కటకం కల్పన హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24 న పంచాయితీ రాజ్ దినోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. దేశ ప్రగతిని పెంపొంది ంచేందుకు ప్రతి గ్రామ పంచాయితీ కూడా కి పాత్ర పోషిస్తుందని అన్నారు.( గామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు గాను దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయితీలకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు. అంతే కాకుండా ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి గ్రామ పంచాయితీ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంధి చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఇంటింటికి మరుగు దొడ్డి నిర్మాణం చేయాలని, చెత్త చెదారాన్ని విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృథా నీటిని వం-ష్షపు నీటిని ప్రతి ఇంటిలో నీటి గుంతలు తీసి భూగర్భ జలాలు పెంచే విధంగా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పరిశుభ్రత వైపు ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని కోరారు. అనంతరం ఉపాధి పనులను పర్యవేక్షించి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పంచాయితీ అధికారిని తో పాటుగా గ్రామ ప్రత్యేక అధికారి కూచన ప్రకాష్ ,పంచాయితీ కార్యదర్శి నిమ్మల రాజు, సీనియర్ నాయకులు రాంరెడ్డి, మాజి సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, పంతంగి యాకయ్య, రాయిని యాకయ్య, యూత్ నాయకులు సురేష్, ప్రశాంత్ రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దుకాణాదారులు వాణిజ్యలైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :**
దుకాణదారులు తప్పనిసరిగా వాణిజ్య లైసెన్సు కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. గురువారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలను సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన మహేంద్ర షో రూం ను పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే షో రూం కొలతలు తీయించి, సిబ్బందికి సూచనలు చేశారు. దుకాణాల యజమానులు వాణిజ్య లైసెన్స్ (అనుజ్ఞాపత్రం) ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అదే విధంగా పాత వాణిజ్య లైసెన్స్ లను కూడా పునరుద్ధరించుకోవాలని తెలిపారు. పురపాలక పరిధిలో నివాసానికి అనుకూలంగా లేని, శిథిలావస్థలో గల ఇళ్లకు పన్ను వస్తున్నటువంటి ఇళ్లను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడికాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తాం**

**తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక.**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి.**

**రాయపర్తి, ఏప్రిల్ 24 ,ప్రజా జ్యోతి**
పాలకుర్తి నియోజకవర్గంలో రోజురోజుకు రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు . అందులో భాగంగా గురువారం గాంధీ భవన్‌లో పీ సీ సీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి గురువారం తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.
పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు ఏదో భ్రమలో ఉన్నారని అలాంటి ఆశలు వదులుకుంటే వారికే మంచిదని హితవు పలికారు. ఈ చేరికలు ఇంకా కొనసాగుతాయని, మరెందరో నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.
ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుంచి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# టెర్రరిస్టుల మారణఖాండ అమానవీయం



**తొర్రూరు, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):**
జమ్మూకశ్మీర్ పాహల్గాట్ లో ఇండియన్ టూరిస్ట్ లపై ఉగ్రవాద దాడిని ఖండిస్తూ గురువారం తొర్రూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను బాహిష్కరించిన అనంతరం తమ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించి, చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిలినేని ముకుందారావు, ఉపాధ్యాక్షులు ఆర్కే ఘనాపురం, ట్రెసరర్ నాగరాజు మాదగాని, ఎక్సీక్యూటివ్ కమిటీ మెంబర్ వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు వల్లపు మధుసూధన్, వల్లపు మహేష్, రావుల రఘురామ్ రెడ్డి, వల్లపు ఐలోని, కృప ావతి, యాకేందర్, బొర్రా కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదు లను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారు.

# ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి భేటీ



**రాయపర్తి ,ఏప్రిల్ 24 ,ప్రజా జ్యోతి.**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు గురువారం హైదరాబాదులోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను మీనాక్షి నటరాజన్‌కు వివరించారు. పార్టీ నిర్మాణం, స్థానిక రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను గురించి వారితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించగా, సానుకూలంగా స్పందించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను మన పార్టీ క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని కోరారు.

# ఏఐసిసి ఇంచార్జి తో ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డి భేటీ



**తొర్రూరు, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి )**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను మీనాక్షి నటరాజన్‌కు వివరించారు. అలాగే పార్టీ నిర్మాణం, స్థానిక రాజకీయ పరిస్థితులు, బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను గురించి వారితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చర్చించగా, సానుకూలంగా స్పందించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని సూచించారు.

# రాయపర్తి లో ఎడ్లబండి ర్యాలీకి ఘనంగా స్వాగతం పలికిన బైకుల ర్యాలీ

**భారీగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**

**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో. ఎడ్ల బండి ర్యాలీ కి స్థానిక పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బైకుల ర్యాలీతో గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలోఘన స్వాగతం పలికిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు.**



**రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి.**
ఈ నెల 27 న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నెమ్మికల్ మండలంలో మొదలైన ఎడ్ల బండ్ల ర్యాలీ.. గురువారం రాయపర్తి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మైలారం, రాయపర్తి మండల కేంద్రంలో ఎడ్లబండ్ల ర్యాలీకి బైక్ ర్యాలీ తో స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. బండెనుక బండి కట్టి 16 బండ్లకు ఘన స్వాగతం పలికిన గ్రామ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే టిఆర్ఎస్ 25 సంవత్సరాల రజితోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీలు ,సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి తరలి వచ్చారు.